APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక
Voice of Truth

విలేకరులు కావలెను
స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు
కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి,
వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో
పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు
మండల రిపోర్టర్స్ కావలెను.
స్ఫూర్తి పత్రిక Voice of Truth
గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.
ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.
ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక : 170 | పేజీలు : 04 వెల రూ. 2/- | గురువారం 13-08-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 170 | PAGES : 04 PRICE : 2 | THURSDAY 13 AUGUST 2026

## మూడోసారి అధ్యక్ష పోటీకి సై.. కానీ రాజ్యాంగం అడ్డొస్తోంది

- మూడోసారి అధ్యక్ష పదవి చేపట్టడంపై ట్రంప్ ఆసక్తి
- రాజ్యాంగ నిబంధనలు కఠినంగా ఉన్నాయని వ్యాఖ్య
- తనకు ప్రాణహాని ఉందంటూ సంచలన వ్యాఖ్యలు




## చంద్రబాబు ఒక విజనరీ లీడర్: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- నిజమైన అభివృద్ధికి చంద్రబాబు చిరునామా అన్న ద్రౌపది ముర్ము
- ఏపీ అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంస
- రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్నారన్న రాష్ట్రపతి



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనా దక్షతపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసలు కురిపించారు. చంద్రబాబు విజనరీ లీడర్ అని కొనియాడిన ఆమె... రాష్ట్రంలో నిజమైన అభివృద్ధికి ఆయనే అసలైన చిరునామా అని స్పష్టం చేశారు. సాంకేతికత, మిగతా 2లో

## తెలంగాణలో రూ.200 కోట్ల సోలార్ ప్యానెల్స్ స్కాం



- పీఎం సూర్యఘర్ పథకం కింద తెలంగాణలో రూ.200 కోట్ల సోలార్ ప్యానెల్స్ కుంభకోణం జరిగిందని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు.
- కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి రఘునందన్ రావు ఢిల్లీలో ఫిర్యాదు చేశారు.
- తెలంగాణలో 40 వేల ఇళ్లకు సోలార్ ప్యానెల్స్ పెట్టే పేరుతో ఇంటికి రూ.50 వేల చొప్పున రూ.200 కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు.

పీఎం సూర్యఘర్ పథకం కింద తెలంగాణలో రూ.200 కోట్ల సోలార్ ప్యానెల్స్ కుంభకోణం జరిగిందని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి రఘునందన్ రావు ఢిల్లీలో ఫిర్యాదు చేశారు. మిగతా 2లో

## మిల్లర్ల నుండి బకాయిలు వసూలు చేయాల్సిందే

- సివిల్ సప్లయిస్ శాఖలో బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందించాలి: సీఎం రేవంత్‌రెడ్డి
- మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తాం..
- డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్ల నుండి బకాయిలను వసూలు చేయాలి అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు
- ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ విభాగంపై పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి బుధవారం సమీక్ష నిర్వహించారు.
- బకాయిల వసూలుకు ఒక విధానాన్ని రూపొందించాలన్నారు.
- దీనిపై కేబినెట్ సబ్ కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని, బకాయిల వసూలే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని అన్నారు.
- మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించనని సీఎం హెచ్చరించారు.

### ఆర్మీ ఉద్యోగాలకు తెలంగాణ యువతను సిద్ధం చేస్తాం



డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్ల నుండి బకాయిలను వసూలు చేయాలి అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు.ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ విభాగంపై పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి బుధవారం సమీక్ష నిర్వహించారు. బకాయిల వసూలుకు ఒక విధానాన్ని రూపొందించాలన్నారు. దీనిపై కేబినెట్ సబ్ కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని, బకాయిల వసూలే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని అన్నారు. మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించనని సీఎం హెచ్చరించారు. ఉద్దేశపూర్వకంగా డిఫాల్ట్ అయి బకాయిలు చెల్లించని రైస్ మిల్లులను స్వాధీనం చేసుకుని మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. మిగతా 2లో

## ధైర్యం ఉంటే జగన్ అసెంబ్లీకి రావాలి



- వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- ధైర్యం ఉంటే జగన్ అసెంబ్లీకి రావాలని సవాల్ చేశారు
- రోడ్లపై తిరగుతూ తమ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధైర్యం ఉంటే జగన్ అసెంబ్లీకి రావాలని సవాల్ చేశారు. రోడ్లపై తిరగుతూ తమ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలపై చర్చించడానికి మిగతా 2లో

## ఈ ప్రభుత్వాన్ని వదిలేది లేదు, నెక్స్ట్ ఇక - పార్టీ నేతలకు జగన్ దిశా నిర్దేశం..!!

### మనమే ప్రతిపక్షం.. నాణేనికి రెండోవైపు చూపిద్దాం: వైఎస్ జగన్

- మాజీ సీఎం జగన్ కీలక ప్రకటన చేసారు. ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతుందని తేల్చి చెప్పారు.
- పార్టీ నేతలకు ఈ మేరకు దిశా నిర్దేశం చేసారు. డీఎస్సీతో సహా పీపీపీ నిర్ణయాల పైన మరింతగా పోరాటం కొనసాగించాలని నిర్ణయించారు.



మాజీ సీఎం జగన్ కీలక ప్రకటన చేసారు. ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతుందని తేల్చి చెప్పారు. పార్టీ నేతలకు ఈ మేరకు దిశా నిర్దేశం చేసారు. మిగతా 2లో

## అమెరికాలో అదానీపై కేసు కొట్టివేత..



- అమిత్ షా బండారం బయటపడింది: రాహుల్ గాంధీ
- వెనక చాలా పెద్ద కథ ఉందన్న రాహుల్ గాంధీ వ్యాఖ్య
- మోదీ భారత ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపణ

అమెరికాలో అదానీకి సంబంధించిన కేసు కొట్టివేతపై కాంగ్రెస్ అగ్రనేత, మిగతా 2లో

## మేం 'టీ-హబ్' కడితే.. రేవంత్ 'అనుముల హబ్' కడుతున్నారు

### ఎనుముల హబ్స్.. జీరో ఇన్వెస్ట్‌మెంట్‌తో భారీ లాభాలు: కేటీఆర్ సెటైర్

- సీఎం రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడిపై కేటీఆర్ విమర్శల దాడి
- మేం టీ-హబ్ కడితే.. రేవంత్ 'అనుముల హబ్స్' తెస్తున్నారని ఎద్దేవా
- సీఎం సోదరుడి సంస్థకు రూ. 200 కోట్ల విలువైన భూమి కట్టబెట్టారని ఆరోపణ
- లక్ష మూలధనం ఉన్న కంపెనీకి భూ కేటాయింపులపై సమగ్ర విచారణకు డిమాండ్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు అనుముల కొండల్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తన విమర్శల దాడిని మిగతా 2లో

## వేంకటేశ్వర స్వామిని అవమానించిన వారిపై క్రిమినల్ కేసులు



- కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వర స్వామిని వైసీపీ నేతలు.. వీధి నాటకాల్లో రాజకీయాలకు వాడుకుంటున్నారని టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు
- వైసీపీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికి బుద్ధుందా అంటూ ఫైర్ అయ్యారు.
- వేంకటేశ్వర స్వామిని అవమానించిన వారిపై క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు.

కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వర స్వామిని వైసీపీ నేతలు.. వీధి నాటకాల్లో రాజకీయాలకు వాడుకుంటున్నారని మిగతా 2లో

## డిసెంబరు నుంచి ఎస్క్రో ఖాతాల్లో ప్రోత్సాహకాలు

- చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం
- పారిశ్రామిక రంగానికి అందిస్తున్న ప్రోత్సాహకాల చెల్లింపు విధానంలో కీలక మార్పు
- ఈ విధానం ద్వారా పారదర్శకతను పెంచడమే లక్ష్యం
- నిధుల వినియోగాన్ని సమర్థవంతంగా పర్యవేక్షించవచ్చున్న సీఎం
- యువతకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు
- యువతే మన శక్తి, బలం, రేపటి ఆశ అని వ్యాఖ్య
- యువత కలలు సాకారం చేసుకునేందుకు పూర్తి స్వేచ్ఛ, అవకాశాలు కల్పిస్తామని హామీ
- మెరుగైన భవిష్యత్తును అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం
- ఈ భవిష్యత్ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని పిలుపు

### డియర్ యంగ్ ఫ్రెండ్స్.. యువతకు సీఎం చంద్రబాబు సందేశం



రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి అందిస్తున్న ప్రోత్సాహకాల చెల్లింపు విధానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలకమైన మార్పులకు శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది డిసెంబరు నుంచి పరిశ్రమలకు ఇచ్చే అన్ని రకాల ప్రోత్సాహకాలను (ఇన్సెంటివ్స్) నేరుగా ప్రత్యేక ఎస్క్రో ఖాతాల్లో జమ చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ విధానం ద్వారా పారదర్శకతను పెంచడంతో పాటు, నిధుల వినియోగాన్ని మరింత సమర్థవంతంగా పర్యవేక్షించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. పారిశ్రామిక ప్రగతికి ప్రోత్సాహకాలు తప్పనిసరి అని, అయితే వాటిని ఎంతవరకు మిగతా 2లో

## "ప్రజా సమస్యలపై పోరాడతాం"



- ప్రజా సమస్యలపై చట్టసభలో గళం విప్పాలని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చట్టసభ్యులకు సూచించారు.
- అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పార్టీ బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో శాసనసభా పక్ష సమావేశం నిర్వహించిన ఆయన.. ప్రజా సమస్యలపై పోరాటానికి సభ్యులు సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు.

ప్రజా సమస్యలపై చట్టసభలో గళం విప్పాలని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చట్టసభ్యులకు సూచించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పార్టీ బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో శాసనసభా పక్ష సమావేశం నిర్వహించిన ఆయన.. ప్రజా సమస్యలపై పోరాటానికి సభ్యులు సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం మీటింగ్ సారాంశాన్ని మిగతా 2లో

## మూడోసారి అధ్యక్ష పోటీకి సై.. కానీ రాజ్యాంగం అడ్డొస్తోంది

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన వ్యాఖ్యలతో అంతర్జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశమయ్యారు. 2028లో మూడోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆసక్తి తనకు ఉన్నప్పటికీ, దేశ రాజ్యాంగ నిబంధనలు అందుకు అడ్డంకిగా ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఇటీవల తన మద్దతుదారులు సభల్లో 'ట్రంప్ 2028' అంటూ నినాదాలు చేస్తున్న తరుణంలో, వాషింగ్టన్‌లో విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన ఈ మేరకు స్పందించారు."ప్రతీ ఒక్కరూ నన్ను ఇదే అడుగుతున్నారు. సభల్లో '2028' అంటూ నినాదాలు చేస్తున్నారు. నిజానికి నాకు మళ్లీ పోటీ చేయాలని ఉంది. కానీ, ఈ విషయంలో అమెరికా రాజ్యాంగ చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయి" అని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా రాజ్యాంగంలోని 22వ సవరణ ప్రకారం, ఒక వ్యక్తి రెండుసార్లకు మించి అధ్యక్షుడిగా ఎన్నికయ్యే అవకాశం లేదు. 2016, 2024 ఎన్నికల్లో గెలిచిన ట్రంప్‌కు ఇది రెండో పర్యాయం కావడం గమనార్హం.ఇదే సమయంలో, తన భద్రత, ప్రాణహానిపై కూడా ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. "దేశానికి మేలు చేసే ఏ ప్రభావవంతమైన అధ్యక్షుడికైనా బెదిరింపులు రావడం సహజం. ఏమీ చేయని నాయకులను ఎవరూ పట్టించుకోరు. నాకు బయటకు తెలియని ఎన్నో బెదిరింపులు వస్తుంటాయి" అని ఆయన అన్నారు. ఇటీవల తన టర్కీ పర్యటన సందర్భంగా సీక్రెట్ సర్వీస్, సైనిక బృందాలు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాయని గుర్తుచేశారుఅంతేకాకుండా, ఇరాన్‌పై మాట్లాడుతూ వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధి పూర్తిగా అమెరికా నౌకాదళం నియంత్రణలోనే ఉందని స్పష్టం చేశారు. తాను ఇరాన్‌ను ఎంతమాత్రం నమ్మబోనని తేల్చిచెప్పిన ఆయన, అమెరికాలో స్టాక్ మార్కెట్లు రికార్డులు సృష్టిస్తున్నాయని, ఆర్థిక వ్యవస్థ చాలా బలంగా ఉందని పేర్కొన్నారు.

## చంద్రబాబు ఒక విజనరీ లీడర్: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

పాలన, మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చేపట్టిన సంస్కరణలు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నాయని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి, ముఖ్యంగా అమరావతి నిర్మాణానికి, ఐటీ, పారిశ్రామిక రంగాల పురోగతికి చంద్రబాబు చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా దూరదృష్టి కలిగిన నాయకత్వంతో ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రపతి నుంచి వచ్చిన ఈ ప్రశంసలపై టీడీపీ శ్రేణులు, కూటమి నాయకులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును విజయనగరం టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తన కుటుంబంతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి 'అమరావతి' కాఫీ టేబుల్ బుక్‌ను బహుకరించారు. ఆ పుస్తకంలోని రాజధాని అమరావతి విశేషాలు, ఫొటోలను రాష్ట్రపతి ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టిని కొనియాడుతూ, ఆయన నిజమైన అభివృద్ధికి చిరునామా అని, ఒక విజనరీ లీడర్ అని రాష్ట్రపతి ప్రశంసల వర్షం కురిపించారు.అంతేకాకుండా, ఎంపీ అప్పలనాయుడి నిబద్ధతను రాష్ట్రపతి ప్రత్యేకంగా అభినందించారు. పార్లమెంట్ సమావేశాలకు ప్రతిరోజూ సైకిల్‌పై రావడం, 100 శాతం హాజరు నమోదు చేసుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. సంస్కారం, నిరాడంబరత కలిగిన అప్పలనాయుడిని చూస్తుంటే "నన్ను నేను చూసుకున్నట్లే ఉంది" అని అన్నారు.

## తెలంగాణలో రూ.200 కోట్ల సోలార్ ప్యానెల్స్ స్కాం

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో 40 వేల ఇళ్లకు సోలార్ ప్యానెల్స్ పెట్టే పేరుతో ఇంటికి రూ.50 వేల చొప్పున రూ.200 కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు. తెలంగాణలో జరుగుతున్న కుంభకోణాన్ని కేంద్రమంత్రికి వివరించానని అన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరపాలని కోరారు.ఈ స్కాంపై విచారణ జరుపుతామని కేంద్రమంత్రి చెప్పారని రఘునందన్ రావు అన్నారు. ఈ విషయంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కొండారెడ్డిపల్లి మొత్తం సోలార్ ప్యానెల్స్ ఘనత కేంద్రప్రభుత్వానిదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పాలని అన్నారు. డబ్బు కేంద్ర ప్రభుత్వానిది.. సోకు మాత్రం కాంగ్రెస్‌ది అని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని తీసుకుంటూ కేంద్రం ఏమి చేయలేదని రేవంత్‌రెడ్డి విమర్శించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. రెండు వందల యూనిట్లు ఉచితంగా ఇస్తున్నామంటున్నారని అన్నారు.కాంగ్రెస్ అంటేనే కరప్షన్ అని రఘునందన్ రావు ఆరోపించారు. రాష్ట్రంలో ఓ ఎమ్మెల్యే వందల కోట్ల అప్పులు ఎలా తీరుస్తున్నారో రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీ అమలు పేరుతో కేంద్రప్రభుత్వ పథకాలను, నిధులను దారి మళ్లిస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్రప్రభుత్వ సూర్యఘర్ పథకం అమలు చేయడానికి 40 వేల ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. కేంద్రప్రభుత్వ పథకం సబ్సిడీ నిధులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. రూ.1.36 లక్షలకు ప్రతి ఇంటిపైనా సోలార్ ప్లేట్లను పెట్టేందుకు ఒక కంపెనీ టెండర్ దక్కించుకుందని ప్రస్తావించారు. ఆ సంస్థ నుంచి మరో కంపెనీ ఇంటికి రూ.86 వేలతో సోలార్ ప్లేట్లు పెట్టే పనులు తీసుకుందని తెలిపారు. ఇక్కడ ఇంటికి రూ.50 వేలు ఎవరు తీసుకున్నారు.? అని రఘునందన్ రావు ప్రశ్నించారు.

## ధైర్యం ఉంటే జగన్ అసెంబ్లీకి రావాలి

అసెంబ్లీ కంటే పెద్ద వేదిక జగన్‌కు ఏదైనా ఉందా..? అని ప్రశ్నించారు. జగన్ ఇప్పటికైనా రాజకీయాలు పక్కనపెట్టి అసెంబ్లీకి వచ్చి చర్చించాలని పేర్కొన్నారు. ఈరోజు (బుధవారం) మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో హోం మంత్రి అనిత మాట్లాడారు. గెలిచిన 11 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీలో మాట్లాడే అవకాశం కూడా జగన్ ఎందుకు ఇవ్వట్లేదని నిలదీశారు. ఎమ్మెల్యేల హక్కులను జగన్ కాలరాస్తున్నారని ఆగ్రహించారు. డీఎస్సీలో అక్రమాలంటూ వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని పేర్కొన్నారు.ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేని జగన్‌కు.. డీఎస్సీ అక్రమాల గురించి మాట్లాడే హక్కు లేదని అనిత అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 150 రోజుల్లోనే డీఎస్సీపై తొలి సంతకం చేసిందని తెలిపారు. సుమారు 16 వేల మందికి టీచర్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని వ్యాఖ్యానించారు. డీఎస్సీ అభ్యర్థుల కష్టాన్ని అవమానించేలా వైసీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఐదేళ్లు కష్టపడి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల మనోభావాలను దెబ్బతీయొద్దని హితవు పలికారు. డీఎస్సీపై వచ్చిన ప్రతి ఆరోపణకు అధికారులు ఆధారాలతో సమాధానం ఇచ్చారని అన్నారు.కోర్టుల్లోనూ వైసీపీ నేతల ఆరోపణలకు ఎదురుదెబ్బలు తగిలాయని అనిత ప్రస్తావించారు. ప్రజల్లో అలజడి సృష్టించేందుకే వైసీపీ నేతలు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి నారా లోకేశ్ రాజీనామా డిమాండ్ వెనుక వైసీపీ నేతల భయం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. లోకేశ్‌ను రాజకీయంగా బద్నాం చేయడమే జగన్ లక్ష్యమని విమర్శించారు. లోకేశ్ నాయకత్వంలో పారదర్శకంగా పాలన అందిస్తున్నామని వెల్లడించారు. 16 వేల మందికి నియామక పత్రాలు ఇచ్చి గౌరవంగా ఉద్యోగాల్లోకి పంపామని చెప్పుకొచ్చారు. డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థులతో నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించామని ప్రస్తావించారు. ఉద్యోగాలు పొందిన అభ్యర్థులతో వైసీపీ నేతలు రాజకీయాలు చేయొద్దని హోం మంత్రి అనిత హితవు పలికారు.

## వేంకటేశ్వర స్వామిని అవమానించిన వారిపై క్రిమినల్ కేసులు

టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డికి బుద్ధుందా అంటూ ఫైర్ అయ్యారు. వేంకటేశ్వర స్వామిని అవమానించిన వారిపై క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. స్వామి వారి అలిపిరి పాదాల వద్దకి వచ్చి చంద్రశేఖర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. 2019 నుంచి 2024 వరకు స్వామి వద్ద చేయకూడని తప్పులు చేశారని భానుప్రకాశ్ విమర్శించారు. రాష్ట్రాన్ని వికసిత ఆంధ్రప్రదేశ్‌గా చేయాలని కూటమి ప్రభుత్వం చూస్తోందన్నారు. డీఎస్సీలో ఎటువంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేశారు. డీఎస్సీ పేరు మీద డర్టీ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. డీఎస్సీ జరగకూడదంటూ దుర్మార్గపు ఆలోచనతో 32 కేసులు వేశారని వైసీపీ నేతలపై భానుప్రకాశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## "ప్రజా సమస్యలపై పోరాడతాం"



వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మీడియాకు తెలియజేశారు..డీఎస్సీ నియామకాల్లో స్పోర్ట్స్ కోటా పేరుతో మెరిట్ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని బొత్స సత్యనారాయణ అన్నారు. డీఎస్సీ అక్రమాలపై ఆధారాలున్నా చంద్రబాబు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు ఈ అంశంపై పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వాన్ని చట్టసభలో నిలదీస్తామని తెలిపారు. నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తామని పేర్కొన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ కనిపిస్తోందని బొత్స ప్రశ్నించారు. అభివృద్ధి అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు, టీడీపీ నేతలకే పరిమితమైందని విమర్శలు చేసింది. ప్రజల సమస్యలు, ఉద్యోగుల ఇబ్బందులపై కూడా సమావేశాల్లో ప్రస్తావిస్తామని స్పష్టం చేశారు. ఉద్యోగ సంఘాలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నాయని, వారి సమస్యలపై కూడా పార్టీ తరఫున మాట్లాడతామని తెలిపారు.అసెంబ్లీలో ఉన్నవి రెండే పక్షాలు.. మూడోది లేదు కదా. అలాంటిది 40 శాతం ఓట్లు సాధించిన వైఎస్సార్‌సీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఎందుకు ఇవ్వడం లేదు? అని చంద్రబాబు ప్రభుత్వాన్ని బొత్స ప్రశ్నించారు. ప్రజా తీర్పును గౌరవించకుండా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదని, అలాగని చట్టంలో ఉంటే డిస్క్వాలిఫై చేయాలని బొత్స కోరారు."రాజ్యాంగబద్ధంగానే పోరాడుతున్నాం. ఎక్కడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం లేదు. అయినా ప్రభుత్వాన్ని ఫేక్ పోలీసులతో నడిపిస్తున్నారు. చంద్రబాబు రాష్ట్రానికి సీఎం కావడం మన ఖర్మ. అందరి తరఫున అడుగుతాం. అన్ని ఆధారాలు చూపిస్తాం. అన్ని విషయాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం" అని బొత్స తెలిపారు.

# మిల్లర్ల నుండి బకాయిలు వసూలు చేయాల్సిందే

మార్కెట్‌లో ఉన్న గోడౌన్‌లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, అవసరమైతే మిల్లింగ్ బాధ్యతల్ని మహిళా సంఘాలకు బాధ్యతలు అప్పగిస్తాని అన్నారు. ఐదు నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు 50 నుంచి 100 ఎకరాల్లో గోడౌన్‌ల నిర్మాణం కోసం పైలట్ ప్రాజెక్టు చేపట్టాలన్నారు. ధాన్యం ఎక్కువ దిగుబడి అయ్యే ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయాలని, గోడౌన్‌ల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను వినియోగించుకోవాలని, ప్రతి జిల్లాకు నోడల్ అధికారిని నియమించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సమీక్షా సమావేశంలో సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భారత ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సి.రాజేష్ పుష్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారత ఆర్మీ చేపట్టే వివిధ నియామకాల్లో తెలంగాణ యువతను ప్రోత్సహించే విధంగా కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం తెలియజేశారు. ఆర్మీ నియామకాల్లో స్థానిక యువతకు భారీ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆసక్తి చూపుతున్న, అనువైన జిల్లా కేంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దీనిపై లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ సానుకూలంగా స్పందించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే వివిధ ఆర్మీ రిక్రూట్మెంట్‌లకు ముందు ఆయా తెలంగాణ జిల్లా కేంద్రాల్లో యువతకు శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు.అలాగే, విపత్తు నిర్వహణలో ఆర్మీ పాత్రపైనా సీఎం చర్చించారు. రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్లు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస చర్యల్లో ఆర్మీ యంత్రాంగం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. తెలంగాణలో విపత్తు పరిస్థితుల్లో ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని స్థానిక ఆర్మీ అధికారులను ఆదేశిస్తామని లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ కొనియాడారు. హైదరాబాద్ నగరాన్ని రక్షించడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, చారిత్రక వైభవాన్ని తిరిగి తెచ్చేందుకు మూసీ నది పునరుజ్జీవనం అవసరమని పేర్కొన్నారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మేజర్ జనరల్ శ్రీనివాస్ రావు, ఇతర ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సివిల్ సప్లయిస్ శాఖలో డిఫాల్ట్ అయిన రైస్‌మిల్లర్ల నుంచి బకాయిలను వసూల్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సబ్‌కమిటీలో దీనిపైన చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని మార్గనిర్దేశం చేశారు. మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించనని హెచ్చరించారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఉద్దేశ పూర్వకంగా డిఫాల్ట్ అయి బకాయిలు చెల్లించని రైస్ మిల్లులను స్వాధీనం చేసుకొని మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు.మార్కెట్‌లో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. అవసరమైతే మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఐదు నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు 50 నుంచి 100 ఎకరాల్లో గోదాంల నిర్మాణం కోసం పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం ఎక్కువ దిగుబడి అయ్యే ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయాలని సూచించారు. గోదాంల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులను వినియోగించుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి జిల్లాకు ఓ నోడల్ అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.తెలంగాణలో ఆహార భద్రతకు ఇక 'స్మార్ట్' రూపం రానుంది. సంగారెడ్డిలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఈ ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించనుండగా, అదే రోజు రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# డిసెంబరు నుంచి ఎస్క్రో ఖాతాల్లో ప్రోత్సాహకాలు

ఇవ్వగలమనే అంశంపై స్పష్టమైన ప్రణాళిక ఉండాలని సీఎం సూచించార ు.బుధవారం (ఆగస్టు 12) నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 20వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశం జరిగింది. ఈ భేటీలో పరిశ్రమలు, ఇంధనం, ఐటీ ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు సంబంధించి మొత్తం 25 ప్రాజెక్టులకు బోర్డు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి రూ.2,08,406 కోట్ల విలువైన పెట్టుబడులు రానుండగా, తద్వారా ప్రత్యక్షంగా 21,627 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.ఇప్పటివరకు జరిగిన 20 ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా మొత్తం 363 ప్రతిపాదనలకు ఆమోదం లభించిందని, తద్వారా రూ.13.78 లక్షల కోట్ల పెట్టుబడులు, 10.86 లక్షల ఉద్యోగాలు రాష్ట్రానికి రానున్నాయని అధికారులు వివరించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కేవలం సంప్రదాయ పరిశ్రమలే కాకుండా భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు గ్రీన్ అమ్మోనియా, లిథియం బ్యాటరీలు, రోబోటిక్స్ వంటి అధునాతన రంగాలపై దృష్టి సారించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు అనుసరించాల్సిన విధానాలపై అధ్యయనం చేయాలని సూచించారు. పారిశ్రామిక ప్రాజెక్టుల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించి, వాటిపై కొందరు పనిగట్టుకుని చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని అన్నారు. ఉత్తరాంధ్రలో ఏర్పాటు చేస్తున్న డేటా సెంటర్లకు కేవలం 3.5 టీఎంసీల నీరు సరిపోతుందని, పోలవరం ఎడమ కాలువ ద్వారా గ్రావిటీపైనే విశాఖ పరిశ్రమలకు నీటిని అందిస్తామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిని అడ్డుకునేందుకు కొందరు రాజకీయ నిరుద్యోగులు సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వాటిని నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కొత్త ప్రాజెక్టులను ఆయా ప్రాంతాల్లో నెలకొల్పేలా చూడాలని అన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న రక్షణ రంగ ప్రాజెక్టులు జాతికే గర్వకారణమని, పుట్టపర్తి సమీపంలో డిఫెన్స్, హిందూపురం వద్ద ఏరోస్పేస్ ప్రాజెక్టులు ఏర్పాటు కావాలని ఆకాంక్షించారు. మూలపేట పోర్టు నిర్మాణాన్ని డిసెంబరు నాటికి పూర్తి చేసి ప్రారంభించాలని ఆదేశించారు. రాయలసీమలో పండే ఉద్యాన ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు తరలించేందుకు రోడ్, రైల్, పోర్టు కనెక్టివిటీని బలోపేతం చేయాలన్నారు. సెప్టెంబరు నాటికి 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని, 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్' కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని సీఎం అధికారులను ఆదేశించారు.అంతర్జాతీయ యువజన దినోత్సవం (ఆగస్టు 12) సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు "డియర్ యంగ్ ఫ్రెండ్స్" అంటూ రాష్ట్ర యువతకు శుభాకాంక్షలు తెలిపారు. యువతే మన శక్తి, బలం అని, రేపటి భవిష్యత్తుకు వారే ఆశాకిరణాలని ఆయన అభివర్ణించారు. యువత ఆశయాలకు అనుగుణంగా, వారికి బంగారు భవిష్యత్తును అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ.. "ప్రియమైన యువ మిత్రులారా, మీరే మా శక్తి. మీరే మా బలం. రేపటి ఆశ, వాగ్దానం మీరే" అని పేర్కొన్నారు. ప్రతి యువతీ యువకుడు తమకు నచ్చిన మార్గాన్ని ఎంచుకుని, ఆశించిన జీవితాన్ని గడిపేందుకు అవసరమైన స్వేచ్ఛ, ఆత్మవిశ్వాసం, అవకాశాలు కల్పించే భవిష్యత్తును నిర్మించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. యువత కలలు కనడమే కాకుండా, వాటిని సాకారం చేసుకునేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు."మేము ఈ రోజు చేస్తున్న ప్రతి పని అంతిమంగా మీకు మెరుగైన రేపటిని అందించడం కోసమే. విస్తృత అవకాశాలు, కలలు కనే స్వేచ్ఛ, వాటిని నిజం చేసుకునేందుకు అవసరమైన మద్దతుతో కూడిన భవిష్యత్తును అందించడమే మా ధ్యేయం" అని చంద్రబాబు వివరించారు. ఈ భవిష్యత్ నిర్మాణంలో యువత కూడా భాగస్వాములు కావాలని, అందరం కలిసికట్టుగా నవ సమాజాన్ని నిర్మిద్దామని ఆయన పిలుపునిచ్చారు. యువతకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తనతో కలిసి రావాలని ఆహ్వానించారు.డీఎస్సీతో సహా పీపీపీ నిర్ణయాల పైన మరింతగా పోరాటం కొనసాగించాలని నిర్ణయించారు. ప్రభుత్వం ఒక వైపే తమ వాదన ప్రజల్లోకి తీసుకెళ్తోందని.. నాణేనికి రెండో వైపు ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పాల్సిన బాధ్యత ఉందని జగన్ పేర్కొన్నారు. ఈ మేరకు పార్టీ నేతలకు రోడ్ మ్యాప్ ఫిక్స్ చేసారు.అసెంబ్లీ సమావేశాల వేళ మాజీ సీఎం జగన్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలతో కీలక అంశాలను ప్రస్తావించారు. డీఎస్సీలో అక్రమాల పైన పోరాటం చేస్తున్నా.. ప్రభుత్వం స్పందించటం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం దిగి వచ్చి వరకూ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేసారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పీపీపీ నిర్ణయాలపై మండిపడ్డారు.రాష్ట్రం లోని ప్రజా రవాణా, తాగునీరు, ఆస్పత్రులు, బడుల వంటి నిత్యావసర ప్రజా సేవలను ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టేలా ఈ విధానం ఉందంటూ 'ఆంధ్రప్రదేశ్ ఫర్ సేల్' అనే రీతిలో పరిపాలన సాగుతోందని ధ్వజమెత్తారు. ప్రైవేట్ కంపెనీలకు వడ్డీలు, వియాబిలిటీ గ్యాప్ ఫండింగ్ పేరిట ప్రభుత్వ ధనాన్ని కట్టబెడుతూ, ప్రజలపై యూజర్ ఛార్జీల భారం మోపడం దారుణమని జగన్ ఆక్షేపించారు. రాష్ట్రంలో శాంతియుతంగా నిరసనలు తెలిపే ప్రజాస్వామ్య హక్కును సైతం కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని జగన్ ఆరోపించారు. ముఖ్యంగా బీసీ నేతలను లక్ష్యంగా చేసుకుని ముస్తఫా, విరూపాక్షి, దొంగ సాక్ష్యాలతో చింతాడ రవిలను అరెస్టు చేశారని మండిపడ్డారు.

# 'రేవంత్ సోదరులకు కోట్ల రూపాయలు ఎలా వస్తున్నాయి?

ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విచ్చలవిడి గా వ్యవహరిస్తోంది. సీఎం సోదరులు ఏ హోదాతో ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు" అంటూ దుయ్యబట్టారు. "సీఎం సోదరుల వ్యవహారశైలిపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం. రాష్ట్రంలో సీఎం రేవంత్ సోదరులకు ప్రత్యేక రూల్స్ ఎందుకు?. సీఎం రేవంత్‌రెడ్డి దోపిడీని ప్రజలకు వివరిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. చదువు రాని రేవంత్ బ్రదర్స్ సూటు బూట్లుతో కంపెనీలు పెట్టారు. ఆ కంపెనీలో ఒక్క ఎంప్లాయ్ లేరు.. ఆ కంపెనీకి వేల కోట్ల భూములు కేటాయింపు. 200 కోట్ల విలువ చేసే స్థలాన్ని 7 వేల కోట్లకి కేటాయించారు. మంత్రి శ్రీధర్ బాబు ఆ కంపెనీకి కొండల్ రెడ్డికి సంబంధం లేదని ఎలా చెబుతారు?మీ శాఖలో ఏం జరుగుతుందో శ్రీధర్ బాబుకి తెలియదా? లేక సీఎం ఒత్తిడికి తలొగ్గరా? కొండల్ రెడ్డికి సంబంధం లేకుంటే యూఎస్ కౌన్సిల్ మీటింగ్‌కి ఎలా వెళ్ళారు. ఈ భూ కేటాయింపులను వదలం. రేవంత్ షెల్ కంపెనీల బాగోతాన్ని బయట పెడతాం. 74 లక్షల ఓట్లు తొలగించబోతున్నారనేది ఆందోళనకరం. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల తర్వాత పార్టీ నేతలు న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాంఅర్హుల ఓట్లు కోల్పోకుండా చూస్తాం. తెలంగాణకి అన్యాయం చేసే జీఆర్ఎంబీ మీటింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తుందా? లేదా స్పష్టం చేయాలి. జలసౌధాలో జరిగే జీఆర్ఎంబీ ఎజెండా మార్చుకుంటే జలసౌధను ముట్టడిస్తాం. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కి జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్ర చెప్పినా బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఎందుకు నోరు విప్పడం లేదు" అంటూ కేటీఆర్ ప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు నామమాత్రపు అర్హతలతో భారీ కంపెనీలను రిజిస్టర్ చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పెద్ద ఎత్తున లబ్ధి పొందుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ముఖ్యమంత్రి సోదరులు బడా కంపెనీలకు యజమానులుగా మారుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కనీసం ఒక్క ఉద్యోగి కూడా లేని కంపెనీలను చిన్న నివాసాల చిరునామాలతో రిజిస్టర్ చేయించారని పేర్కొన్నారు. అటువంటి ఒక కంపెనీకే దాదాపు రూ. 200 కోట్ల విలువైన ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కట్టబెట్టిందని విమర్శించారు. ముఖ్యంగా, అనుముల కొండల్ రెడ్డి తన లింక్డ్ఇన్ ప్రొఫైల్‌లో 'టెసరాక్' కంపెనీకి ఛైర్మన్‌గా ఉన్నట్లు పేర్కొన్నారని తెలిపారు. మరో సోదరుడు జగదీశ్ రెడ్డి కాంట్రాక్టులు దక్కించుకుంటుండగా, ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్ట్ కట్టబెట్టారని ఆరోపించారు.ప్రతిపాదిత ఫోర్త్ సిటీ పరిధిలోని భూముల కేటాయింపులపై బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ ఒకరోజు ముందే ఇవే తరహా ఆరోపణలు చేసిన నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కొండల్ రెడ్డి ఛైర్మన్‌గా ఉన్న టెసరాక్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మహేశ్వరం మండలం రావిర్యాలలో సుమారు ఐదు ఎకరాల భూమిని కేవలం రూ. 7 కోట్లకు కేటాయించారని, దాని అసలు మార్కెట్ విలువ రూ. 100 కోట్లకు పైగా ఉంటుందని క్రిశాంక్ పేర్కొన్నారు. ఆ కంపెనీకి కేవలం రూ.లక్ష మూలధనం ఉందని, పటాన్‌చెరులోని ఒక చిన్న నివాసం నుంచి కార్యకలాపాలు సాగిస్తోందని ఆరోపించారు. కాగా, క్రిశాంక్ చేసిన ఆరోపణలను మంత్రి డి.శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు.

# మేం 'టీ-హబ్' కడితే.. రేవంత్ 'అనుముల హబ్' కడుతున్నారు

మరింత ఉద్ధృతం చేశారు. సీఎం సోదరుడికి సంబంధముందని ఆరోపిస్తున్న టెస్సరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు భూ కేటాయింపుల విషయంలో రూ. 200 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి 'అనుముల హబ్స్' ఏర్పాటులో బిజీగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు.బుధవారం ఈ అంశంపై 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా కేటీఆర్ స్పందించారు. "తాము నిజమైన స్టార్టప్‌ల అభివృద్ధి కోసం టీ-హబ్ నిర్మిస్తే, రేవంత్ రెడ్డి మాత్రం కుటుంబ సభ్యులతో నడిచే, సున్నా ఆవిష్కరణలు, సున్నా ఉద్యోగులతో కూడిన స్కామ్.. అదేనండీ స్కీమ్ అయిన 'అనుముల హబ్స్' సృష్టిస్తున్నారు. అనుముల సోదరుల్లో ఒకరైతే చాలు, ఎలాంటి ప్రశ్నలు లేకుండా చౌక ధరకే ప్రభుత్వ భూమిని కేటాయిస్తారు. సున్నా పెట్టుబడితో రాత్రికి రాత్రే రూ. 200 కోట్లు సంపాదించినందుకు అనుముల కొండల్ రెడ్డిని 'శతాబ్దపు ఆవిష్కర్త'గా ప్రకటించాలి" అని కేటీఆర్ తన పోస్టులో పేర్కొన్నారు.కేవలం రూ. లక్ష చెల్లింపు మూలధనం, సున్నా ఉద్యోగులు ఉన్న కంపెనీకి అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని ఎలా కేటాయిస్తారని ఆయన ప్రశ్నించారు. సుమారు రూ. 200 కోట్ల విలువైన ఐదు ఎకరాల భూమిని కేవలం రూ. 7 కోట్లకే, అంటే గజం రూ. 3,700 చొప్పున కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ భూముల నుంచి కోట్లాది రూపాయలు సంపాదించే ఈ మ్యాజిక్ ట్రిక్‌ను కేవలం అనుముల కుటుంబానికే పరిమితం చేయకుండా తెలంగాణ యువతకు కూడా నేర్పించాలని మంత్రి శ్రీధర్ బాబు, సీఎం రేవంత్ రెడ్డిలను ఉద్దేశించి అన్నారు.టెస్సరాక్ట్ సంస్థతో సీఎం సోదరుడికి ఎలాంటి సంబంధం లేదని మంత్రి శ్రీధర్ బాబు చేసిన ప్రకటనను కేటీఆర్ తప్పుబట్టారు. కొండల్ రెడ్డి లింక్డ్ఇన్ ప్రొఫైల్‌లో, యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరమ్‌లో ఆయన్ను టెస్సరాక్ట్ ఛైర్మన్‌గా గుర్తించిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఈ భూ కేటాయింపులకు సంబంధించిన జీవో, భూమి విలువ, అర్హత ప్రమాణాలు, పెట్టుబడి ప్రతిపాదనలు వంటి అన్ని పత్రాలను ప్రభుత్వం వెంటనే బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ భూ కేటాయింపుల వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని, దీనిపై ముందుగా గవర్నర్‌కు ఫిర్యాదు చేసి, అవసరమైతే లోకాయుక్తను, న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. వాస్తవాలు వెలుగులోకి వచ్చి, బాధ్యులను శిక్షించే వరకు ఈ అంశాన్ని వదిలిపెట్టబోమని ఆయన స్పష్టం చేశారు.

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి భూ కేటాయింపుల అంశం వేడెక్కింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వ భూముల కేటాయింపులు జరిగాయంటూ బీఆర్ఎస్ ఆరోపణలకు దిగింది. అయితే ఈ ఆరోపణలతో కూడిన ఓ వీడియోను బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో షేర్ చేయగా.. ఆ పోస్టును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రీట్వీట్ చేసి తీవ్ర విమర్శలు గుప్పించారు.టీ-హబ్‌ను నిజమైన స్టార్టప్‌ల అభివృద్ధి కోసం నిర్మించాం. కానీ రేవంత్ రెడ్డి 'ఎనుముల హబ్స్'ను రూపొందిస్తున్నారు. కుటుంబ ఆధారిత, కుటుంబ ప్రయోజనాల కోసం నడిచే వ్యవస్థ అంటూ ఘాటు విమర్శలు చేశారు.కేటీఆర్ తన వ్యాఖ్యల్లో 'టెస్సెరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్' అంశాన్ని ప్రస్తావించారు. సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డికి సంబంధించిన కంపెనీకి అత్యంత తక్కువ ధరకు విలువైన ప్రభుత్వ భూమి కేటాయించారంటూ ఆరోపణలు చేశారు. "జీరో ఇన్వెస్ట్‌మెంట్‌తో డిఫెన్స్ కంపెనీ నిర్మించి, రాత్రికి రాత్రే రూ.200 కోట్ల లాభాలు సాధించిన ఆవిష్కర్తగా అనుముల కొండల్ రెడ్డిని గుర్తించాలి" అంటూ వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ తన ప్రచారంలో దీనిని "ఎనుముల బ్రదర్స్ రూ.200 కోట్ల భారీ భూ స్కాం"గా అభివర్ణించింది.

# అమెరికాలో అదానీపై కేసు కొట్టివేత..

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ఈ పరిణామంపై ప్రధాని నరేంద్ర మోదీని లక్ష్యంగా చేసుకుని ఘాటు విమర్శలు చేశారు. అమెరికా కోర్టు నిర్ణయం వెనక మరింత కథ ఉందని వ్యాఖ్యానించారు.అమెరికాలో అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీ సహా ఇతరులపై నమోదైన దాదాపు రెండేళ్ల నాటి క్రిమినల్ కేసును న్యూయార్క్‌లోని ఫెడరల్ న్యాయమూర్తి సోమవారం కొట్టివేశారు. ఈ కేసును కొనసాగించాల్సిన అవసరం లేదని అమెరికా న్యాయశాఖ కోర్టును కోరింది.ఈ నేపథ్యంలో కేసు కొట్టివేత వార్త స్క్రీన్‌షాట్‌ను రాహుల్ తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేస్తూ మోదీపై విమర్శలు చేశారు. "పైకి కనిపిస్తున్నదానికంటే ఈ వ్యవహారం వెనుక ఇంకా చాలా ఉంది. ఒత్తిడికి లోనైన ప్రధాని భారత ప్రయోజనాలను తాకట్టు పెట్టాల్సి వచ్చింది. అందుకు దేశం భారీ మూల్యం చెల్లిస్తోంది" అని రాసుకొచ్చారు.ఈ కేసులో భారత్‌లోని ప్రభుత్వ అధికారులకు లంచం ఇచ్చేందుకు కుట్ర చేశారన్నది ప్రధాన ఆరోపణ. సౌర విద్యుత్ ప్రాజెక్టు కాంట్రాక్టు దక్కించుకునేందుకు ఈ ప్రయత్నం జరిగిందని 2024 నవంబరులో అమెరికా అధికారులు అభియోగాలు నమోదు చేశారు. అయితే అదానీ గ్రూప్ ఈ ఆరోపణలను అప్పట్లోనే ఖండించింది. తమ సంస్థలు, అధికారులు చట్టాలకు అనుగుణంగానే వ్యవహరించారని స్పష్టం చేసింది.కేసును కొట్టివేయాలన్న న్యాయశాఖ నిర్ణయంపై న్యాయమూర్తి నికోలస్ గరాఫిస్ గతంలో ప్రశ్నలు లేవనెత్తారు. నిర్ణయానికి మరిన్ని వివరణలు ఇవ్వాలని కోరారు. నిందితులు అమెరికా పౌరులు కాదని, వారు ఎప్పుడూ అమెరికా కోర్టుకు హాజరు కాలేదని న్యాయశాఖ పేర్కొంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో నీట్ నిరసనల అంశంపై కేంద్ర ప్రభుత్వం, విపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చర్చకు సిద్ధమని ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. అమిత్ షా వ్యాఖ్యలపై కౌంటర్ ఇస్తూ.. ఆయన సభకు వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు."అమిత్ షా బండారం బయటపడింది. ఆయన సభకు ఎందుకు రావడం లేదు? సభకు రావడానికి ఆయన భయపడుతున్నారా?" అంటూ రాహుల్ గాంధీ విమర్శించారు. నీట్ నిరసనల్లో విద్యార్థులపై జరిగిన పోలీసుల చర్యలు, ఆందోళనకారులపై జరిగిన దాడులపై హోంమంత్రి సమాధానం చెప్పాల్సిందేనని అన్నారు.విద్యార్థులపై దాడులకు ఆదేశాలు ఇచ్చింది ఎవరు? ఆందోళనకారులపై కాల్పులకు ఆదేశించింది ఎవరు? పోలీసుల కర్కశ చర్యలపై అమిత్ షా నోరు విప్పాలని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ ఘటనలకు బాధ్యత హోంమంత్రిదేనని ఆరోపించారు.

# జగన్ కర్నూలు పర్యటనపై శివప్రసాద్ ఫైర్..



బైరెడ్డి సిద్ధార్థరెడ్డిపై తీవ్ర విమర్శలు..





(స్ఫూర్తి పత్రిక) : ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి దళిత మహిళ ఇంటికి వెళ్లి బెదిరింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలపై టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ తీవ్రంగా స్పందించారు. దళిత మహిళకు న్యాయం చేయాల్సింది పోయి, ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేను పరామర్శించేందుకు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కర్నూలుకు రావడం ఏమిటని ప్రశ్నించారు. దళితులకు అండగా ఉంటామని చెప్పే .. దళిత మహిళపై బెదిరింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేకు ఎలా మద్దతు ఇస్తుందని శివప్రసాద్ నిలదీశారు. దళిత మహిళకు న్యాయం చేయడంతోపాటు, ఎమ్మెల్యేపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయడం సరికాదని వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థరెడ్డిపై శివప్రసాద్ మండిపడ్డారు. ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. దళిత మహిళకు న్యాయం జరిగే వరకు టీడీపీ అండగా ఉంటుందని పేర్కొన్న శివప్రసాద్.. దళితుల సమస్యలపై జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలు మానుకోవాలని సూచించారు. జగన్ కర్నూలు పర్యటన నేపథ్యంలో శివప్రసాద్ చేసిన ఈ వ్యాఖ్యలు జిల్లాలో రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి.

# ఎల్‌నినో ప్రభావం,ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన

కెవికె బనవాసి కార్యక్రమ సమన్వయకర్త

డా కే రాఘవేంద్ర చౌదరి





ఎమ్మిగనూరు (స్ఫూర్తి పత్రిక) :) ఆగస్టు 12:సి బెళగల్ మండల పరిధిలోని ముడుమాల,కంబదహాల్ గ్రామాలలో ఎల్‌నినో ప్రభావం,వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే చర్యలు మరియు ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం,బనవాసి కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కే.రాఘవేంద్ర చౌదరి, జిల్లా ఉద్యానాధికారి రాధాకృష్ణారెడ్డి, మండల వ్యవసాయ అధికారి మల్లేశ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కే.రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ,ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా వర్షాభావ పరిస్థితులుకొనసాగుతున్నాయని,ఆగస్టు నెలలో కూడా ఎల్‌నినో ప్రభావం కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. సెప్టెంబర్‌లో ఇండియన్ ఓషన్ డైపోల్ ప్రభావంతో వర్షపాతం మెరుగుపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత బెట్ట పరిస్థితుల్లో పంటలను ఒత్తిడి నుంచి కాపాడేందుకు 13-0-45ను 5 గ్రాములు, మెగ్నీషియం సల్ఫేట్‌ను 5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. పత్తి పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున,పచ్చదోమ తదితర రసం పీల్చే పురుగుల నివారణకు ఎకరాకు 10 పసుపు, శ్రీ10 నీలం రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పూత,కాయ రాలే సమస్య ఉన్న పత్తి పంటలో ప్లానోఫిక్స్‌ను ఎకరాకు 40 మి.లీ. చొప్పున పిచికారీ చేసుకోవాలని తెలిపారు. మిరప పంట సాగు చేసిన రైతులు పంటలో తెగుళ్ల నివారణకు 200 కిలోల బాగా మాగిన పశువుల ఎరువు, 2 కిలోల ట్రైకోడెర్మా, 2 కిలోల సూడోమోనాస్, 50 కిలోల వేపపిండి మరియు 5 కిలోల వేపపొట్టును బాగా కలిపి పొలంలో చల్లుకోవాలని సూచించారు. దీనివల్ల నేల ద్వారా వచ్చే తెగుళ్లు,వేరుకుళ్లు మరియు ఇతర తెగుళ్లను నియంత్రించుకోవచ్చని వివరించారు. జిల్లా ఉద్యానాధికారి రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ,ఉద్యానశాఖ ద్వారా అందిస్తున్న సోలార్ డ్రైయర్లు, పాలీహౌస్‌లు,ఫారం పాండ్లు తదితర పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి మల్లేశ్ కుమార్ మాట్లాడుతూ,పంటల బీమా నమోదు గడువు ఆగస్టు 15 వరకు ఉన్నందున, ఇప్పటివరకు పంటల బీమా నమోదు చేసుకోని రైతులు గడువులోగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు వ్యవసాయశాఖ,ఉద్యానశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పాసు బుక్కులా..? మాస్ బుక్కులా..?

రైతుల పట్టాదారు పాస్‌పుస్తకాల్లో

తప్పిదాలపై మండల కో ఆప్షన్

సభ్యులు కలీముల్లా ఖాన్ ఆగ్రహం



నందలూరు (స్ఫూర్తి పత్రిక) :ఆగస్టు 12 : నందలూరు: రైతుల పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ, వాటిలో చోటుచేసుకున్న తప్పిదాలపై నందలూరు మండల కో-ఆప్షన్ సభ్యులు కలీముల్లా ఖాన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రైతు సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేశామని, పట్టాదారు పాస్‌పుస్తకాల విషయంలోనూ నిర్దిష్ట ప్రణాళికతో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా రైతులకు పాస్‌పుస్తకాలు అందజేశామని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నందలూరు మండలంలో రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ జరిగి చాలా రోజులు గడిచినా, వాటిలో ఉన్న తప్పిదాలను రెవెన్యూ అధికారులు, కూటమి ప్రజాప్రతినిధులు ఇప్పటివరకు గుర్తించకపోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.' 'పాస్‌పుస్తకాలు ఎలాంటి సవరణలు అవసరం లేకుండా, పూర్తి స్థాయిలో పరిశీలించిన తర్వాతే ముద్రించారా? లేక మాస్‌గా ముద్రించి రైతుల చేతుల్లో పెట్టారా?" అంటూ కలీముల్లా ఖాన్ సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వాలు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులు చిత్తశుద్ధితో అమలు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. రీ-సర్వే పేరుతో నందలూరు మండలంలోని రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబించడంతో పాటు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. దేశానికి వెన్నెముకైన రైతుల సమస్యలపై మండల స్థాయిలో నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి, పాస్‌పుస్తకాలలో జరిగిన తప్పిదాలు, రీ-సర్వే ప్రక్రియలో చోటుచేసుకున్న లోపాలపై వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ మేరకు తన విన్నపాన్ని మండల ఉన్నతస్థాయి రెవెన్యూ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్‌కు పంపుతున్నట్లు కలీముల్లా ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నాయకులు గోదా నాగభూషణం, శర్మ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ముమ్మడిశెట్టి సుధాకర్, బీసీ నాయకులు తుమ్మల శ్రీధర్ గౌడ్, మైనార్టీ సీనియర్ నాయకులు షాజహాన్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పాడ తీర రక్షణకు ఐఐటీ-మద్రాస్ అండ



రూ.323 కోట్లతో తీర రక్షణ గోడ

పవన్ కళ్యాణ్ సమక్షంలో ఎం.ఒ.యు.

డిజైన్, డీపీఆర్, సాంకేతిక పర్యవేక్షణ ఐఐటీ-మద్రాస్‌దే

నవంబర్ నుంచి పనులు ప్రారంభం



కాకినాడ జిల్లా (స్ఫూర్తి పత్రిక) :ఆగస్టు 12 : పిఠాపురం: సముద్ర కోతతో తీవ్రంగా దెబ్బతింటున్న ఉప్పాడ తీర ప్రాంత పరిరక్షణకు కీలక ముందడుగు పడింది. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని ఉప్పాడ తీర ప్రాంత రక్షణకు రూ.323 కోట్లతో నిర్మించనున్న తీర రక్షణ గోడకు సంబంధించి ఐఐటీ-మద్రాస్‌తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ సమక్షంలో బుధవారం మంగళగిరి క్యాంపు కార్యాలయంలో ఈ ఒప్పందం జరిగింది. తీర రక్షణ గోడకు అవసరమైన శాస్త్రీయ డిజైన్, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్), సాంకేతిక పర్యవేక్షణ బాధ్యతలను ఐఐటీ-మద్రాస్ చేపట్టనుంది. కేంద్ర ప్రభుత్వ విపత్తు నిర్వహణ నిధి (ఎన్‌డీఎంఎఫ్) ఆమోదంతో చేపట్టనున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఎస్‌డీఎంఏ) నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో అమలు చేసే ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీగా ఏపీ మారిటైమ్ బోర్డు బాధ్యతలు నిర్వర్తించనుంది.

### శాస్త్రీయ అధ్యయనంతో రక్షణ చర్యలు

ఉప్పాడ తీరంలో సముద్ర కోత తీవ్రత, సముద్ర ప్రవాహాలు, అలల ప్రభావం తదితర అంశాలను ఐఐటీ-మద్రాస్ నిపుణులు సమగ్రంగా అధ్యయనం చేయనున్నారు. ఈ శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా తీర ప్రాంతానికి అనువైన రక్షణ నిర్మాణాల డిజైన్‌ను రూపొందించనున్నారు. తద్వారా భవిష్యత్తులో సముద్ర కోతను నియంత్రించడంతో పాటు తీర ప్రాంత ప్రజలు, మత్స్యకార గ్రామాలకు రక్షణ కల్పించేలా ప్రాజెక్టును అమలు చేయనున్నారు.

### నవంబర్ నుంచి పనులు

ఐఐటీ-మద్రాస్‌తో అధికారిక ఒప్పంద ప్రక్రియ పూర్తికావడంతో నవంబర్ నుంచి ప్రాజెక్టు పనులను ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. సముద్ర కోత కారణంగా ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉప్పాడ తీర ప్రాంత ప్రజలు, మత్స్యకార గ్రామాలకు ఈ ప్రాజెక్టు ఎంతో కీలకంగా మారనుంది. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సెక్రటరీ శరవణన్, పాడా డైరెక్టర్ డా. ఎన్.వి. శివరామ ప్రసాద్, ఐఐటీ-మద్రాస్ ఓషన్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్ ఎస్.ఎ. సన్నాసిరాజ్, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖతీబ్ కౌసర్ బానో, ఏపీ మారిటైమ్ బోర్డు చీఫ్ ఇంజినీర్ జి.వి. రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో.. పందుల బెడద!

రోడ్లపై విచ్చలవిడిగా అడవి, ఊర పందులు

పిల్లలు, వృద్ధులు, వికలాంగులు బయటకు

రావాలంటే భయపడుతున్న పరిస్థితి



ఓబులవారిపల్లి (స్ఫూర్తి పత్రిక) :రాజశేఖర్ : మండల కేంద్రమైన ఓబులవారిపల్లి గ్రామంలో అడవి పందులు, ఊర పందుల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. గ్రామంలోని ప్రధాన వీధులు, రహదారులపై పందులు గుంపులుగా సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, మహిళలు, వికలాంగులు బయటకు రావాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడవి పందులు ఒక్కసారిగా ప్రజలపైకి దూసుకొచ్చే ప్రమాదం ఉండటంతో ఎప్పుడు, ఎవరికి ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పందులు మనుషులపై దాడి చేస్తే తీవ్ర గాయాలు, ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. పందుల సమస్యపై ఇప్పటికే పలుమార్లు పంచాయతీ అధికారులు, సంబంధిత శాఖల అధికారులకు అర్జీల ద్వారా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేదని వారు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించకపోవడంతో పందుల సంచారం మరింత పెరిగిందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పంచాయతీ అధికారులు, ఎంపీడీవో కార్యాలయ అధికారులు, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. రహదారులు, నివాస ప్రాంతాల్లో పందుల సంచారాన్ని అరికట్టి, భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అన్నం పెట్టిన కేసీఆర్‌ను మరిచిపోలేను

బీఆర్ఎస్ తరఫున గెలిచి.. కాంగట?గ్రలో చేరిన బాన్సువాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన నియోజకవర్గంలో కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, ఈ విషయం చెప్పడానికి తానేమీ వెనుకాడబోనని అన్నారు. అన్నం పెట్టిన వారిని మరిచిపోలేమని చెప్పారు. కేసీఆర్‌ను మోసం చేసి పార్టీ మారడం తనకు ఇష్టం లేదని, కానీ.. నియోజకవర్గంలో కొంతమంది వ్యవహార శైలి, తనను పెట్టిన ఇబ్బందులు, మారిన రాజకీయ పరిస్థితుల వల్లే కాంగ్రెస్?తో కలిసి పనిచేయాల్సి వచ్చిందని తెలిపారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన - తుగ్గలి విద్యార్థులు




తుగ్గలి (స్ఫూర్తి పత్రిక) :ఆగస్టు 12 : జిల్లా కేంద్రమైన కర్నూలులోని అవుట్ డోర్ స్టేడియం నందు జరిగిన అమరావతి ఛాంపియన్ షిప్ జిల్లా స్థాయి అండర్ 17,23 బాలుర ఖోఖో పోటీలకు తుగ్గలి గ్రామానికి చెందిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పత్తికొండ నియోజకవర్గం చందు నాయక్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయి ఖోఖో పోటీలలో అనిల్,మహేష్,శివ,కార్తీక్,సాయి, హరికృష్ణ,అభి,నవీన్ లు అద్భుతమైన ప్రదర్శనను కనబరిచి త్వరలో అమరావతిలో జరిగే రాష్ట్రస్థాయి అమరావతి ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ నందు ఈ క్రీడాకారులు పాల్గొంటారని పత్తికొండ నియోజకవర్గం మరియు స్పోర్ట్స్ ఇన్చార్జి చందు నాయక్ తెలియజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించి అమరావతి ఛాంపియన్షిప్ టైటిల్ ను సాధించి తుగ్గలి పేరును ఉన్నత స్థానంలో నిలబెట్టాలని క్రీడాకారులను ఆయన ప్రోత్సహించారు.

## తిరంగ సైకిల్ ర్యాలి నిర్వహించిన మండల అధికారులు



(స్ఫూర్తి పత్రిక) :ఆగస్టు 12 : తుగ్గలి : భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈరోజు తుగ్గలి గ్రామంలోని "తిరంగా సైకిల్ ర్యాలీ" నిర్వహించడమైనది. జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి విద్యార్థిని-విద్యార్థులతో, ఉపాధ్యాయులు, మండలంలోని అధికారులు, వివిధ పార్టీల నాయకులు అందరితో కలిసి విద్యార్థులు సైకిళ్లపై రాగా ర్యాలీ తుగ్గలి లోని ఎండిఓ ఆఫీస్ దగ్గర ఉన్న ట్రై జంక్షన్ వరకు నిర్వహించడం అయినది. ఈ ర్యాలీ నందు భారత మాతకు జై, స్వతంత్ర భారత్ కు జై అనే నినాదాలతో ప్రజలలో, చూసేవారిలో ఉత్సాహం కలిగించేలా విద్యార్థులు నినాదాలు ఇచ్చారు. తర్వాత ట్రై జంక్షన్ నందు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతిజ్ఞ అందరితో నిర్వహించి వున్నాము. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, డిప్యూటీ ఎంపీడీవో, హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు , పిడిఓ, అధికార కూటమి నాయకులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం



ప్యాపిలి ( (స్ఫూర్తి పత్రిక) : ఆగస్టు 12 : ఎస్టిఎఫ్ఐ 27వ ఆవిర్భావ దినోత్సవాన్ని యూటీఎఫ్ ప్యాపలి మండల శాఖ ఆధ్వర్యంలో ప్యాపలి మండలం బావిపల్లి గ్రామంలో ఘనంగా యూటీఎఫ్ సీనియర్ నాయకులు శివయ్య అధ్యక్షతన పాఠశాలల అనంతరం బుధవారం సాయంత్రం ఏర్పాటు చేయడం జరిగినది. ముందుగా యూటీఎఫ్ సీనియర్ నాయకులు గోపాల్,సర్వోత్తమ రెడ్డి, శివయ్య ఎస్టిఎఫ్ఐపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ఉన్న ప్రధాన ఉపాధ్యాయ సంఘాలను కలుపుకుని ఎస్టిఎఫ్ఐ ( స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ) ఏర్పాటు చేయడం జరిగిందని. దేశంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తూ ఉపాధ్యాయుల సమస్యల కొరకు పోరాటం చేస్తూ ముందుకు వెళ్తుందని. దేశంలోని 30 ఉపాధ్యాయ సంఘాలు ఇందులో భాగంగా ఉండగా మన రాష్ట్రంలోని యూటీఎఫ్ ఇందులో ప్రధాన భూమికను పోషిస్తుందని. విద్యారంగ పరిరక్షణ కొరకు,ఉపాధ్యాయుల హక్కుల కొరకు నిరంతరం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాడుతూ ఉంటుందని అన్నారు. ఈ మధ్యనే దేశంలోని 13 రాష్ట్రాల ఉపాధ్యాయులతో టెట్ రద్దు కొరకు జంతర్ మంతర్ లో ధర్నా చేసిందని. అటువంటి గొప్ప సంఘం యొక్క ఆవిర్భావ దినోత్సవం మారుమూల పల్లె బావిపల్లి గ్రామంలో జరపడం సంతోషదాయకమని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కౌన్సిలర్లు గోపాల్,సర్వోత్తమ రెడ్డి, మదన గోపాల్,అమీర్ బాషా,మండల కార్యవర్గ సభ్యులు ఆంజనేయ,ఇబ్రహీం,మద్దయ్య,వెంకట రమణ,శివ ప్రసాద్,యూటీఎఫ్ ప్యాపలి మండల శాఖ సిపిఎస్ కన్వీనర్ ఆది నారాయణ,రవికుమార్,మాబుసుబహాన్,విజయ కుమార్, ఫర్హానా ,సుబ్బలక్షమ్మ,సుమలత,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కోట్ల రాఘవేందర్ రెడ్డి





ప్యాపిలి (స్ఫూర్తి పత్రిక) :ఆగస్టు 12 : : ప్యాపిలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు వడ్డే పెద్దన్న (73) చిట్యాల అచ్చన్న (62 ) అనారోగ్య సమస్యలతో బుధవారం మృతి చెందారు. ఈ విషయాన్ని స్థానిక టిడిపి నాయకుల ద్వారా తెలుసుకున్న డోన్ నియోజకవర్గ శాసన సభ్యులు కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి తనయుడు కోట్ల రాఘవేందర్ రెడ్డి మైనారిటీ నాయకులు ఖాజా పీర్, సీనియర్ నాయకులు కమతం భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణ మూర్తి లతో కలిసి మృతుల నివాసాలకు వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పిడుగురాళ్లలో ఉచిత ఆయుర్వేద నాడీ వైద్య శిబిరం

సుమారు 100 మందికి వైద్య పరీక్షలు

ఉచితంగా మందులు పంపిణీ





పిడుగురాళ్ల, ఆగస్టు 12 (స్ఫూర్తి పత్రిక) :పిడుగురాళ్ల పట్టణంలోని శ్రీ సాయి వృద్ధాశ్రమం నందు ఆంధ్రప్రదేశ్ ఆయుష్ శాఖ పిడుగురాళ్ల హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత ఆయు ర్వేద నాడి వైద్య శిబిరం జరిగింది. పిడుగురాళ్ల ఆయుర్వేద కేంద్రానికి చెందిన ప్రముఖ ఆయుర్వేద నాడీ వైద్య నిపుణురాలు కురసాల మేఘమాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమలో ఆశ్రయం పొందుతున్న సుమారు 35 మంది వృద్ధులతో పాటు, చుట్టు పక్కల ప్రాంతాల నుండి సుమారు మరో 65 మంది మొత్తం 100 మంది వరకు ఈ వైద్య శిబిరానికి హాజరయ్యారు. వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి పరిశీలకులు గా తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్లు దేవళ్ళ రాంబాబు, బత్తుల శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి మేఘమాల తో పాటు, హాస్పిటల్ వైద్య సహాయకులు దూదేకుల బాబు, వృద్ధాశ్రమ అధ్యక్షులు ఆత్మకూరు లక్ష్మీ నరసింహమూర్తి, కోశాధికారి లఘువరపు వెంకట పుల్లారావు, సీనియర్ పాత్రికేయులు షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

